కవితా కౌముది

# తేడా

విన్నకోట రవిశంకర్

చల్లటి మధ్యాహ్నం వేళ
డౌన్ టౌన్ లో నడక
అంతగా జనసంచారం లేని వీధి.

ఎదురుగా నడుచుకొంటూ ఒక నల్లవాడు
కళ్ళు కలిపి పలకరింపుగా నవ్వాడు
తల దించుకుని వడివడిగా అడుగులు వేసాను.

కొంత దూరం పోయి కుదుటపడ్డాక
అటువేపు నుంచే ఒక తెల్లవాడు
కళ్ళు కలిపి పలకరింపుగా నవ్వాను
తల తిప్పుకొని వడివడిగా అడుగులు వేసాడు.

★★★

**अंतर**

ठन्डे दुपहर का वक्त
डॉउन टाउन के रास्ते पर
लोगों का आना - जाना
नहीं के बराबर था ।
पैदल चल रहा था ।
सामने से आता हुआ काला व्यक्ति
आँख मिलाकर अभिवादन में मुस्कुराया ।
अनदेखा सा सर झुकाकर।
मैं ने तेजी से कदम बढ़ाया था ।
थोड़ी देर चलने के बाद
दिल थोड़ा सा शांत हुआ ।
सामने से गोरा व्यक्ति नजदीकी से
गुजर रहा था तो आँख मिलाकर
मैंने अभिवादन में मुस्कुराया ।
मुँह फेर कर बड़ी तेजी से
दूर हटकर चला गया था ।

అనువాదంః చాగంటి తులసి

## హైకూలు
### మాధవరావు కోరుప్రోలు

01.
వెల`లేనిదేగా..
అమ్మడవుతోంది.
చిత్రంగా..ఓటు..!

02.
భలే నమ్మకంగా..
నమ్మించి ముంచడమే..
రాజకీయం.!

03.
వాగ్దానం మైకం.
వెర్రి వాహికగా..
యాంత్రికంగా మైకు.!

04.
పరిమళించడం..
నేర్పునోయ్ గాలి.
మాటలు జాగ్రత్త..!

05.
దోచుకోబడేది..
వెలకట్టలేనిదే.
శ్రమశక్తి..!

06.
ఉచితం ఉచితం..
సముచితం.
శాశ్వతం..పేదరికం.!

★★★★

## సుఖాల సాంప్రదాయం
### డా.బాలాజీ దీక్షితులు పి.వి

పొంగే కెరటాలు
బాగుంటాయి చూడటానికి
తాకాలని ప్రయత్నిస్తే
తనలోకి లాగాలని చూస్తాయి
వలలేసే వలువలలా

పరిమళ సుమాలు
బాగుంటాయి చూడటానికి
ఒలుపు కోవాలనుకొంటే
బానిసగా వుంచేయాలనుకుంటాయి
ఎరవేసే వంపులలా

వెన్నెల సోయగాలు
బాగుంటాయి చూడటానికి
కౌగిలిలో బంధించాలనుకుంటే
అద్దంలో చూసుకోమంటాయి
మాయచేసే మంత్రాంగిలలా

నమ్మలేని చూపులు
అత్తరు మత్తుతోనో
ఒత్తిళ్ళ చూపే వస్త్రాలతోనో
గమ్మత్తైన మాటలతోనో
చుట్టూరా...చేసే అసౌందర్య ధ్వనికి
డబ్బు,కోలికల క్లబ్
ఆశల పబ్ , చేరేకంటే
పసందైన జీవితం నిర్మించుకోవచ్చు
సుఖాల సాంప్రదాయంలో!

★★★

# తొట్టి ఉయ్యాళ్ళు చందలూరి నారాయణరావు

ఒట్టి చేతులు కావవి.
ఓటిపోని విలువలు.
ఒరగని ఆస్తులు
తరగని అంతస్తులు.

సముద్రాన్ని తోడి
ఉప్పును విరిచి
మంచినీటి చుక్కను తవ్వి
దప్పిక తీర్చిన చేతులు.

అవిశ్రాంత నడకలో
అలిసిపోని ఆలోచనలు.
ఆగిపోని ఆప్యాయతలకి
ఎలిసిపోని అనుబంధాలు.

చీకటికి మొలకెత్తే వెలుగులు
ఎండలో నీడను మీటే తరువులు
చలిలో వెచ్చన తొపే దుప్పట్లు
వానలో తోడుండే గొడుగులు.

అలిగిన చేతుల్లో
అనుభవామృతాన్ని
రేపటి కష్టాలకు ఔషధంగా
మనసుమాళిగలో దాచిన వైద్యులు.

కళ్ళు తెరవని పసిగుడ్డుకు
పదిలంగా కన్నుల్లో పెట్టుకుని
పొదిగిన ప్రేమను ఊయలలూపే
తొట్టి ఉయ్యాళ్ళు.

కాటికి చేరే వేళలో కూడా
ఆఖరి స్పర్శలో తపించే
బంధానికి చిరునామాగా
భాధ్యతకు అలంకారాలు

బిడ్డల సుఖాల కోసం
వయసును మరిచి
పనిని వేతికే తాపత్రయాలు.
చెమటలో అత్తరు చిలికే కవ్వాలు

దేవుడు కొలువై
దీవెన రూపంలో జీవితాన్ని
కాపలా కాచే కంచెలు
కష్టాన్ని ప్రేమించే ఇష్టాలు ఈ చేతులు.

★★★

## రసరేఖలు — శ్రీధర్ బచ్చోటి

కడలి యొడ్డున నిలబడి కాంచుచుందు
ఆకసము వంక సంద్రపుటంచు వంక
ఆల్లనల్లన కదలాడునలల వంక
రమ యెసంగెడునలల వర్ణముల వంక

అలలు నను చేరవచ్చును పిలచినట్లు
పాదముల తాకి ప్రేమతో పలుకరించు
మనసునలరించి యంతలో మరలిపోవు
తిరిగి వచ్చును నా యెద పరవశింప

ఏవొ భావములెద జనియించుచుండు
తెలిసికొనునంతలో తామదృశ్యమౌను
హృదయమును తాకి వెడలు స్నేహితుల వోలె
అడుగులను తాకి వెడలెడునలల వోలె

ఏది నిలువదు దరిచేరి యేగుచుండు
నిలువకున్నను మదిలోన నిలచి యుండు
క్షణమె యైనను తోచు శాశ్వతము వోలె
అమితపరితోషహేతువా యనుభవమ్ము

జీవితము బుద్బుదమటంచు చెప్పుచుంద్రు
పొసగు సౌందర్యమెంతయో బుద్బుదమున
ఇంపు మీరగ గని తరియింపలేమె
చిన్న యానందమేరససిద్ధినొసగు

COMMENTS